# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
# సాంఘికశాస్త్రం
# (తెలుగు మీడియం)
## SET - I

**తరగతి : 8** **మూల్యాంకనా సూత్రాలు**

---

**పార్టు - ఎ**

**SECTION - I**

1. భారతదేశంలోని ఆరు ఋతువులుగా విభజించారు. అవి

   1. వసంత ఋతువు   2. గ్రీష్మ ఋతువు   3. వర్ష ఋతువు

   4. శరదృతువు   5. హేమంత ఋతువు   6. శిశిర ఋతువు

2. గ్రామీణ ఉపాధి అవకాశాలు – ప్రత్యామ్నాయ మార్గాలు

   1. వ్యవసాయ ఆధారపరిశ్రమలు ఏర్పాటు ( కొబ్బరిపీచు వస్తువులు)

   2. చేనేత మరియు చేతి వృత్తుల పరిశ్రమ (మస్లిం వస్త్రాలు)

   3. గ్రామీణావసరాల అభివృద్ధి పథకం ఏర్పాటు

   4. టూరిజం (గ్రామం) ఏర్పాటు

   (ఇలాంటి ఏవైనా 4 ఉపాధి అవకాశాలు రాసిన యెడల 2 మార్కులు యివ్వాలి)

3. ఆంధ్రప్రదేశ్ చిత్తు పటం గీసి మీ జిల్లా కేంద్రాన్ని గుర్తించడం

4. క్రాస్ చెక్కు:

   * క్రాస్ చెక్కు అనగా ఆ చెక్కుకు ఎడమవైపు పై భాగాన "అకౌంట్ పే" రాయడం

   * ఆ చెక్కు మీద ఎవరి పేరు ఉంటుందో, అతని అకౌంట్‌లోకే డబ్బు జమ అవుతుంది.

   * దీనివల్ల చెక్కులు వేరొకరు డ్రా చేసే అవకాశం ఉండదు.

   (ఇలాంటి ఏవైనా 2 అంశాలు రాసిన యెడల 2 మార్కులు యివ్వాలి)

**SECTION - II**

5. 1972–75 భూ సంస్కరణాల చట్టం:

   1950 భూ సంస్కరణాల చట్టంలోని లొసుగుల వల్ల ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాము. అందువల్ల 1970లో భూసంస్కరణల చట్టం చేయబడింది.

   (1) భూమిలేని దళితులకు భూమి కల్పించాల్సి ఉంటుంది.

   (2) కమతములకు గరిష్ట పరిమితి విధించి మిగులుగా సేకరించిన భూమిని నిరుపేదలకు పంచాలి.

   (3) కౌలుదారులు, వ్యవసాయ కూలీలకు భూమిపై యాజమాన్య హక్కులు కల్పించాలి.

   (4) వ్యవసాయ కూలీలకు ఆర్థిక స్వావలంబవను తీసుకురావాలి

   చట్టంలోని ఏవైనా 4 అంశాలు రాసినందుకు 4 మార్కులు యివ్వవచ్చు.

6. టెలికమ్యూనికేషన్ రంగంలో వచ్చిన మార్పులు:

   (1) అంతర్జాతీయ సంధానం, టెలికాలింగ్, ఉచితంగా అనేక అంశాలు డౌన్‌లోడ్ చేసుకోవడం జరుగుతుంది.

   (2) గ్రామీణ, పేద వివిధ వృత్తుల వారి నైపుణ్యాలు మెరుగుపడతాయి

   (3) కంపెనీలు తమ అంతర్జాల సంధానరేట్లు తగ్గించడం జరుగుతున్నది.

   (4) స్కైప్ యాప్ వల్ల ఉచిత కాల్స్ వల్ల మానవ సంబంధాలు మెరుగవుతాయి.

   ఇలాంటి ఏవైనా 4 అంశాలు రాస్తే 4 మార్కులు యివ్వాలి.

7. గ్రామీణప్రాంతంలో వైద్యం కోసం ఎదుర్కొంటున్న సమస్యలు

   1. అందుబాటులో ఆస్పత్రులు లేకపోవడ
   2. సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడం
   3. రోగ నిర్ధారణ పరీక్షలకు అవసరమైన పరికరాలు లేకపోవడం
   4. నిపుణులైన వైద్యులు కొరత మొ॥నవి

   (ఇలాంటి ఏవైనా 4 అంశాలు రాస్తే 4 మార్కులు ఇవ్వాలి)

8. ఎ) సంపూర్ణ స్వరాజ్యం అతివాదుల ముఖ్యలక్ష్యం

   బి) దాదాభాయ్ నౌరోజి, డబ్ల్యు సి.బెనర్జి, ఆర్.సి. దత్

   సి) బాలగంగాధర్ తిలక్

   డి) సత్యం, అహింస, సత్యాగ్రహం

9. <u>సాంకేతిక పరిజ్ఞానం – మానవ జీవితంలో వచ్చిన మార్పులు</u>

   (1) సమయం ఆదా అవుతుంది

   (2) పనులు వేగంగాను, సులభంగాను జరుగుతున్నాయి

   (3) విద్య, వైద్యం,ఆరోగ్యం, వ్యవసాయం మొ॥గు రంగాలలో నైపుణ్యం పెరిగి, మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి.

   (4) ఇంటివద్ద నుంచే కొనుగోలు, అమ్మకాలు జరుపవచ్చు

   (5) తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు దొరుకుతాయి.

   (ఇలాంటి సరైన పాయింట్స్ పరిగణలోకి తీసుకోవాలి)

## SECTION - III

10**(ఎ)** <u>ఖనిజాలు–ఉపయోగాలు:</u>

1. ఖనిజాలు వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది.
2. మౌళికమైన, విలువైన ఖనిజాలుండుట చేత భవిష్యత్‌లో ఎక్కువగా పరిశ్రమలు స్థాపించబడి పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది.
3. అపార ఖనిజ సంపద వల్ల ఎగుమతి జరిగి, విదేశీ మారకద్రవ్యం సంపాదించవచ్చు
4. ఇతర దేశాలతో విదేశీ వాణిజ్యం మెరుగు అవుతుంది.
5. ఖనిజ సంపద వెల్కి తీయడం వల్ల వివిధ రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పెరుగుతుంది.
6. శీఘ్రప్రగతి వల్ల అంతర్జాతీయ పోటీ, సవాళ్ళు ఎదుర్కొనే సామర్థ్యం పెరుగును.
7. మాంగనీస్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలను, ఎపటైట్ ఎరువు తయారీకి ఉపయోగపడుతుంది.

(విద్యార్థులు రాసే ఇతర సమాధానాలు పరిగణలోనికి తీసుకోవాలి. ప్రతి పాయింట్‌కు ఒక మార్కు)

**లేదా**

**(బి)** <u>క్విట్ ఇండియా ఉద్యమం:–</u>

1. రెండవ ప్రపంచయుద్ధంలో భారతసైన్యం అవసరం కాగా సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వడానికి నిరాకరించగా జాతీయ కాంగ్రెస్ చివరిపోరుకు సిద్ధమైనవి.
2. 1942 ఆగస్ట్ 8 జాతీయ కాంగ్రెస్ బ్రిటిష్ పాలన వెంటనే అంతం చేయాలని అనుకొంది.
3. గాంధీజీ చేయండి (లేదా) చావండి అని నినాదించారు.
4. స్వాతంత్ర్యద్యమంలో ఈ ఘటన తక్షణ కారణంగా చెప్పవచ్చు.

5. గాంధీజీ మిగతా నాయకులు అరెస్ట్ చేయడం జరిగింది.
6. దేశవ్యాప్తంగా ఉద్యమంలో భాగంగా హర్తళ్ళు, సమ్మెల రూపంలో నిరసనలు తెలిపారు.
7. దాదాపు హింసకాండ వలన ప్రభుత్వ కార్యక్రమాలు స్తంభించిపోయాయి.
8. బ్రిటిష్ వారు ఉద్యమం అణచలేక ఉద్యమం ద్వాఅర వెనుకకు వెల్లక తప్పలేదు.

(ప్రతీ పాయింట్‌కు 1 మార్కు ఇవ్వాలి)

11.**(ఎ)** <u>ఖనిజ వనరులు ఏ ఒక్కరికి చెందినది కాదు</u>

1. దున్నేవానిదే భూమి అన్నట్లుగానే భూమి పైకి, భూమిలోపల యాజమాన్యం హక్కు ఉంటుందని పాతతరం వాళ్ళు భావించారు.
2. ప్రస్తుతకాలంలో చట్టాలు వలన భూమి పై పొర నేల మాత్రమే యాజమాన్యం ఉంది.
3. క్రిందిభాగంలో ప్రభుత్వానికి హక్కు ఉంటుంది. ఖనిజాలు భూమిలోపల ఉండడం వల్ల ఖనిజాలు పై హక్కు ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది.
4. పట్టు లేకుంటే ఖనిజాలు ఉన్న భూయజమానులు ధనవంతులు, కాగా లేనివారు పేదలుగా మారుతారు.
5. భూమి పై భాగం ప్రైవేటుపరం కాగా, భూమి లోపల భాగం సమాజపరం అంటారు.
6. భూమిలోపల సాంకేతిక మార్పులు వల్ల ఖనిజాలు ఏర్పడుతాయి. ఇది సమాజపరం.

(ప్రతీ పాయింట్‌కు 1 మార్కు ఇవ్వాలి)

**లేదా**

**(బి)** <u>ఎన్నికలు చీకటిలో ముందుకు దూకడం వంటిది.</u>

ఈ అభిప్రాయంతో నేను ఏకీభవించను.

1. ప్రజాస్వామ్య మూలస్తంభం – మెజారిటి అభిప్రాయం
2. కుల,మత, జాతి,వర్గ, వర్ణ లింగ వివక్ష లేకుండా అందరికి ఓటుహక్కు కల్పిస్తూ అందరిని సమానంగా చూడడం ప్రజాస్వామ్య లక్షణం.
3. తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలి. ఏ కొద్దిమందో పాల్గొనడం వల్ల స్వాతంత్ర్య సాధన జరుగలేదు.
4. కనుక అన్ని వర్గాల అభిప్రాయాలను విలవనిస్తూ, అందరికి ఓటహక్కులివ్వాలి.

(ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విద్యార్థి విశ్లేషించగలిగితే 8 మార్కులు ఇవ్వాలి)

12.**(ఎ)** (ఎ) కోమిమా (బి) మధురై (సి) 11.09 (డి) శీతాకాలం, డిసెంబర్ నెల

**లేదా**

**(బి)** (ఎ) 1952 (బి) జనసంఘ్, రామరాజ్య పరిషత్
(సి) కమ్యూనిస్టులు మరియు మిత్రపార్టీలు (డి) కాంగ్రెస్

13. **(ఎ అండ్ బి)** మ్యాప్ పాయింట్ .............

**పార్టు - బి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14(సి) | 15(ఎ) | 16(డి) | 17(ఎ) | 18(సి) | 19(సి) | 20(ఎ) |
| 21(డి) | 22(బి) | 23(బి) | 24(ఎ) | 25(డి) | 26(ఎ) | 27(బి) |
| 28(సి) | 29(బి) | 30(డి) | 31(బి) | 32(డి) | 33(డి) | |